TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 64 గురువారం, ఏప్రిల్ 02, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com


### కాంగ్రెస్ ప్రిన్స్‌కు వందోసారి కూడా

# ఓటమి ఖాయం

**గువాహటి:** అస్సాం గత పదేళ్లుగా గణనీయమైన అభివృద్ధిని సాధించిందని, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేను మరోసారి రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారనే నమ్మకం తనకు ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గోగముఖ్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మాట్లాడుతూ, ప్రజల ఉత్సాహాన్ని చూస్తుంటే అభివృద్ధి, సుస్థిరతకే పట్టంకట్టనున్నట్టు చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు.'ఈసారి ఎన్నికలు వికసిత్ భారత్ నిర్మాణానికి జరుగుతున్న ఎన్నికలు. అస్సాంలో బీజేపీ హ్యాట్రిక్ విజయంతో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి హ్యాట్రిక్ పరాజయం, ఆ పార్టీ యువరాజు రాహుల్‌కు వందోసారి ఓటమి ఖాయమని చెప్పారు. మూడోసారి ప్రధానిగా తాను హ్యాట్రిక్ సాధించానని, అస్సాంలో బీజేపీని కూడా హ్యాట్రిక్ విజయంతో ప్రజలు ఆశీర్వదిస్తారనే గట్టి నమ్మకంతో ఉన్నానని పేర్కొన్నారు.బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను మోదీ ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజనతో అస్సాంలోని 15 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతాయని, ఇంతవరకూ ఇళ్లు రాని ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. పేద కుటుంబాలను కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య



కల్పిస్తామన్నారు. ఆదివాసీల హక్కులను కాపాడాతామని, ఉమ్మడి పౌర స్మృతి అమలు చేస్తామని పేర్కొన్నారు. 126 మంది సభ్యుల అస్సాం అసెంబ్లీకి ఏప్రిల్ 9న ఒకే విడతలో ఎన్నికలు జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

### సీజ్ ఫైర్‌పై ట్రంప్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యం, నిరాధారం



**అమెరికా:** పశ్చిమాసియాలో యుద్ధం మొదలై 33వ రోజుకు చేరుకుంది. పరస్పర దాడులతో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఓవైపు యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధం ఉన్నారని వార్తలు వస్తున్నాయి. కానీ అమెరికా దాడులను ఉద్రిక్తతం చేస్తోంది. పశ్చిమాసి యాలో సైన్యాన్ని కూడా మోహరిస్తోంది. అమెరికాను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామంటూ ఇరాన్ చెబుతోంది.

# పుదుచ్చేరి, కేరళలో

### భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం



**హైదరాబాద్, ఏప్రిల్ 1:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఆలయ బుధవారం పుద్దుచ్చేరి పర్యటనకు బయలుదేరి వెళ్లారు. షెడ్యూల్ ప్రకారం, భట్టి విక్రమార్క గురువారం, శుక్రవారం రెండు రోజుల పాటు పుదుచ్చేరిలో విస్తృతంగా పర్యటించనున్నారు. అక్కడ జరగనున్న ఎన్నికల ప్రచార సభల్లో, రోడ్ షోలలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపున్నారు.పుదుచ్చేరి పర్యటన ముగించుకుని, ఈ నెల 4వ తేదీన కేరళా రాష్ట్రాలనికి వెళ్లనున్నారు. కేరళలోని పతనంతిట్ట నియోజకవర్గంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో భట్టి పాల్గొంటారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల ప్రజలకు వివరిస్తూ ప్రచార జోరు పెంచనున్నారు. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించి, తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు.

### హైదరాబాద్‌లో 10 టన్నుల కుళ్లిన మాంసం సీజ్

# నలుగురి అరెస్ట్



**హైదరాబాద్, ఏప్రిల్ 1:**నగరంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరో కల్తీ మాంసం ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు గోదాములపై మెరుపు దాడులు నిర్వహించి సుమారు 10 టన్నుల కుళ్లిన మాంసాన్ని అధికారులు స్వాధీనం చేసుకు న్నారు. గోల్కొండ టాస్క్‌ఫోర్స్, హెచ్-ఫాస్ట్, జీహెచ్ఎంసీ అధికారులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళ్‌హాట్‌లోని గోదాములపై దాడులు నిర్వహించగా, నిల్వఉంన భారీ మొత్తంలో ఈ కుళ్లిన మాంసం బయటపడింది.ఈ దందా వెనుక అఫ్రోజ్ అనే వ్యక్తి కీలలక సూత్రదారిగా వ్యవహరిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. నిందితుడు జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్ర దేశ్ వంటి రాష్ట్రాల నుంచి చనిపోయిన మేకల ను తక్కువ ధరకు తెప్పించి, ఇక్కడ నిల్వచే స్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కుళ్లిన మాంసా న్ని నగరంలోని వివిధ హోటళ్లు, బిర్యానీ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు అఫ్రోజ్‌తో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నగరంలో వరుసగా బయటపడుతున్న ఇలాంటి కల్తీ దందాల పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బయట ఆహారం తినేటప్పుడు, మాంసం కొనుగోలు చేసేటప్పుడు ంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు

# స్కూల్ పిల్లలకు పండగే

### తెలంగాణలో భారీగా వేసవి సెలవులు!



**హైదరాబాద్:**తెలంగాణలో ఎండలు ముదురుతున్న వేళ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వేసవి సెలవుల షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే పరీక్షల హడావుడిలో ఉన్న విద్యార్థులు, ఈ సెలవుల ప్రకటనతో ఎంతో ఖుషీ అవుతున్నారు. ఈ ఏడాది ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ముందుగానే ఈ నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు ఏప్రిల్ 24వ తేదీ నుంచి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ వేసవి విరామం జూన్ 11 వరకు కొనసాగుతుంది. అంటే ఈసారి విద్యార్థులకు మొత్తం 48 రోజుల పాటు భారీగా సెలవులు లభించనున్నాయి. వేసవి సెలవులు ముగిసిన తర్వాత, తిరిగి జూన్ 12వ తేదీన 2026-27 కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సెలవుల కంటే ముందే సిలబస్‌ను పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు తరగతులు నిర్వహించి విద్యా ప్రణాళికను సజావుగా ముగించాలని పాఠశాల యాజమాన్యాలకు అధికారులు సూచించారు. మరోవైపు, ఎండలు తీవ్రం కాకముందే సెలవుల తేదీలను ప్రకటించడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సెలవుల ప్రకటన రావడంతో పిల్లలు తమ సొంత ఊర్లకు వెళ్లేందుకు, సమ్మర్ వెకేషన్ ప్లాన్ చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

### అమరావతిని ఇంచు కూడా

# కదిలించలేరు



**నెల్లూరు, ఏప్రిల్ 1:** వింజమూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. వింజమూరులో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'నా జీవితంలో వైసీపీ లాంటి పార్టీని, జగన్ లాంటి వ్యక్తిని చూడలేదు' అని అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఆనందించారని మండిపడ్డారు. అమరావతి తీర్మానం రోజున వైసీపీ సభ్యులు అసెంబ్లీకి రాలేదన్నారు. అమరావతి ఏకైక ప్రజా రాజధాని అని... ఇక ఇంచు కూడా ఎవ్వరూ కదిలించలేరని స్పష్టం చేశారు. అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరుగుతోందని. ఆమోదం పొంది (గురువారం) రాజ్యసభకు వెళుతుందని సీఎం తెలిపారు.ఒకటో తేదీ వస్తే పేదలే గుర్తొస్తారని.. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 63 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఫించన్లను మొక్కుబడిగా ఇవ్వడం లేదని... గౌరవంగా ఇంటి వద్దే ఇచ్చే కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లు, తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. స్త్రీశక్తి సూపర్ సక్సెస్ అయిందని.. ఆడబిడ్డలు దర్జాగా ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి వెళు తున్నారని తెలిపారు. 'మా ఆడబిడ్డల కోసం దీపం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పీఎంజీ కనెక్షన్ తీసుకున్నా.. ఏడాదికి రూ.2,465లు సబ్సిడీ ఇస్తాం' అని ముఖ్యమంత్రి వెల్లడించారు.ఈ ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉదయగిరికి కూడా నీరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'నాపై కోపంతో పోలవరం ప్రాజెక్ట్‌ను గోదావరిలో కలిపేశారు. గోదావరి పుష్కరాల లోపు పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరంతో ఉదయగిరి ప్రాంతానికి నీటి కొరత ఉండదు' అని అన్నారు. పేదల జీవన పెరగడం లేదని.. అందుకేౄ4 ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

### తెలంగాణ ప్రజల పోరాటాన్ని నవ్వులపాలు చేసే విధంగా

# కాంగ్రెస్ పాలన సాగుతోంది

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 01:** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని ధ్రువీకరిస్తూ బుధవారం లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026పై చర్చ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సుదీర్ఘమైన పోరాటం తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. కాంగ్రెస్ ప్రభుత్వం 1969లో జై తెలంగాణ అన్నందుకు 369 మంది ఉద్యమకారులను కాల్చి చంపింది. ఆ తర్వాత చివరిదశ తెలంగాణ ఉద్యమంలోనూ.. 1,200 మంది ఆత్మబలిదానం చేశారు. వారి త్యాగంతోనే తెలంగాణ వచ్చింది. నాలుగు కోట్ల మంది ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ తెచ్చుకున్నారు.రాష్ట్రం విడిపోయిన తర్వాత.. తెలంగాణతోపాటుగా ఆంధ్రప్రదేశ్ కూడా పోటీగా అభివృద్ధి చెందాలని భావించాం. కానీ అక్కడి మా సోదర, సోదరీమణులు మాకు రాజధాని లేదని బాధపడే పరిస్థితి నెలకొనడం దురదృష్టకరం. ఈరోజు బిల్లుపై చర్చ సందర్భంగా.. కాంగ్రెస్ సభ్యులు కొందరు.. తెలంగాణకు విమానాశ్రయాలు లేవని చెప్పారు. తెలంగాణలో విమానాశ్రయాలు లేకపోవడానికి కారణం ఎవరు? ఆ పాపం ఎవరిదో చెప్పగలరా? ఆంధ్రప్రదేశ్‌లో 8 విమానాశ్రయాలున్నాయంటే.. తెలంగాణలో కేవలం ఒక ఎయిర్ పోర్ట్ మాత్రమే ఉంది. అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి విమానాశ్రయాలు ఇవ్వలేదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కొత్తగూడెం, వరంగల్, ఆదిలాబాద్‌లలో విమానాశ్రయాలకు భూమి కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేఖలు రాసినా.. భూములు



కేటాయించలేదు.. కనీసం స్పందించలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొత్తలో వరంగల్, ఆదిలాబాద్‌లలో విమానాశ్రయాల ఏర్పాటుకు భూములు కావాలని కోరినా.. బీఆర్ఎస్ వ్యవహరించిన తీరే కాంగ్రెస్ ప్రభుత్వం సైతం వ్యవహారించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు రైల్వేలు, జాతీయ రహదారుల అభివృద్ధి జరగలేదు.తెలంగాణ అనేక రకాలుగా వెనుకబడింది కాబట్టే.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వచ్చింది. కచ్చితంగా .. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి రాజధాని కావాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఇవాళ ఆ దిశగా ఓ సానుకూలమైన పరిస్థితి రావడం చాలా సంతోషంగా ఉంది. అంతేకాకుండా.. అన్నదమ్ముల్లాగా ఈ రెండు రాష్ట్రాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ వచ్చిన తర్వాత ఏపీలో కూడా గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటైంది. అంతేకాకుండా.. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలకు మోదీ ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తోంది. అలాగే తెలంగాణలోనూ రైల్వేలు, జాతీయ రహదారులు మొదలుకుని అన్ని రకాల అభివృద్ధి పనులకు కేంద్రం అండదండగా నిలుస్తోంది. 42 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ ఏకకాలంలో చేసుకుంటున్నాం. గతంలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులుంటే.. ఈ పదేళ్లలో.. అదనంగా దాదాపు 3 వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం జరిగింది.కాంగ్రెస్ పార్టీ.. తెలుగు రాష్ట్రాలను నిర్లక్ష్యం చేసింది కాబట్టే.. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు రాష్ట్రాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఇవాళ తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన.. అమరావతి రాజధానిగా ఏర్పాటవుతున్న సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక అభినందనలు. అమరావతి అద్భుతమైన రాజధానిగా అభివృద్ధి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

### కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన

# కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సీరియస్ అయ్యారు. రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు.గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు.కొండగట్టు చలువ పందిళ్ల



ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కవిత

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అవర్చుకోవాలి

**రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్**



**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ ఏప్రిల్ 1:**
రాజీవ్ గృహకల్పలో శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ దంపతుల సొంత ఖర్చులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ షిర్డీ సాయినాథ, మార్కండేయ స్వామి మరియు సంతాన నాగదేవత



అమ్మవారి ఆలయంలో విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భంగా వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన మండల పూజా, లక్ష్మీ గణపతి నవగ్రహ స్థాపిత దేవత మూల మంత్ర హోమాలు, ప్రధాన కలశ స్థాపన పూజ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాగం అనిరుధ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ తమ కుటుంబాలతో సుఖశాంతులతో జీవించాలని ఈ సందర్భంగా ఆ దేవదేవులను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సోషల్‌మీడియాపై కేంద్రం కత్తి!.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే ఇక అంతే!




పోస్టు చేసే వారికి డైరెక్టుగా కేంద్ర ప్రభుత్వం నోటీసులు. పోస్టును షేర్ చేసిన వారికి కూడా తలనొప్పులు తప్పవు. దేశ భద్రత పేరిట కొత్త ప్రతిపాదనలు. ఐటీ రూల్స్ సవరణకు సిద్ధంకేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై మీ సోషల్‌మీడియా ఖాతాలో ఏదైనా వ్యతిరేక పోస్టు పెడుతున్నారా? లేదా మీ మిత్రుడు పంపించిన పోస్టును మరెవరికైనా షేర్ చేస్తున్నారా? అయితే, తస్మాత్ జాగ్రత్త. ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సోషల్‌మీడియా వేదికల మీద ఇకపై ఏదైనా పోస్ట్ చేస్తే, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మినిస్ట్రీ నుంచి మీకు నోటీసులు రావొచ్చు. ఆన్‌లైన్ వేదికలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే యూజర్లను, కంటెంట్ క్రియేటర్లను, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లను కూడా న్యూస్ పబ్లిషర్లుగానే ఇకపై కేంద్రం చూడబోతున్నది. అభ్యంతరకరమైన పోస్టులు పెడితే, డైరెక్టుగా యూజర్లకే నోటీసులు పంపించనున్నది. ఈ మేరకు ఐటీ నిబంధనలు, 2021లో కొన్ని సవరణలు ప్రతిపాదిస్తూ సోమవారం ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. దీనిపై ఏప్రిల్ 14 నాటికి అభిప్రాయాలు తెలియజేయాల్సిందవిగా కోరింది.

# విద్యార్థులు, పాఠశాల అభివృద్ధికి మెరుగు శ్రీనివాస్ విశేష సేవలు

**మన మహతి న్యూస్ టేకులపల్లి**
టేకులపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మెరుగు శ్రీనివాస్ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ కార్యదర్శి బాణోత్ లక్ష్మా, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేంకట్రం, సుజాత, వెంకయ్యతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని పేర్కొంటూ, మెరుగు శ్రీనివాస్ 35 సంవత్సరాల పాటు విద్యారంగానికి సేవలు అందించినట్లు తెలిపారు. వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి భవిష్యత్తు తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేసినట్లు కొనియాడారు. మెరుగు శ్రీనివాస్ బోధనలో నైపుణ్యం, క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల



అంకితభావం అందరికీ ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. పాఠశాల విద్యా ప్రమాణాలు పెంచడంలో చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెరుగు శ్రీనివాస్ మరియు వారి సతీమణికి శాలువా కప్పి సన్మానం చేసి, చిరు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు భూటసింగ్, విరాన్న, మంగిలాల్, రాంబాబు, రాజేష్, బలరామ్, సుజాత, వాల్లమ్మ, హత్తిరం పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశాలు

**01, 2026,**




నేటి నుంచి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశాలు
తెలంగాణ : ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఏప్రిల్, మే, జూన్? నెలల్లో లక్షమంది నూతన గృహాల్లోకి అడుగుపెట్టే విధంగా గృహనిర్మాణ శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. మంచి రోజులను ఎంపిక చేసి తేదీలను ఖరారు చేసింది. ఏప్రిల్ నెలలో 1, 20, 21, 30 తేదీల్లో, మే నెలలో 4, 8, 13, 14, 18, 25, 27, 28 తేదీలతో పాటు జూన్ మొదటి వారంలో లబ్ధిదారుల గృహ ప్రవేశాలకు ముహూర్తాలను ఖరారు చేసింది. ఇవాళ 4,100 మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల చివరి నాటికి మొత్తం 33 వేల ఇళ్లు ప్రవేశాలు పూర్తి చేయనున్నారు.

# ఘనంగా సృజన టెక్ ఫెస్ట్ 2025--26 విజేతల సన్మానం

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
జి పి డబ్ల్యూ సికింద్రాబాద్ మరియు జె ఎన్జీ పి టి రామంతాపూర్ లో జరిగిన సృజన టెక్ ఫెస్ట్ 2025--26 రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రభుత్వ పాలిటెక్నిక్, కొత్తగూడెంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, విభాగాధిపతులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొని విజేతలను మరియు విజేతల తల్లిదండ్రులను సన్మానించి అభినందించారు. సాంకేతిక ప్రతిభ, సృజనాత్మకత మరియు ఆవిష్కరణలను ఈ సందర్భంగా ప్రశంసించారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రాజెక్ట్ ప్రదర్శనకు "స్మార్ట్ అండ్ సస్టైనబుల్ ఇన్నోవేషన్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్" అనే అంశాన్ని తీసుకున్నారు. విద్యార్థులు వాస్తవ జీవన మౌలిక వసతుల సమస్యలకు స్మార్ట్ పరిష్కారాలు, స్థిరమైన నిర్మాణ పద్ధతులు మరియు ఆధునిక డిజైన్ ఆలోచనలను ప్రదర్శించి న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. విజేతలు తమ ప్రాయోగిక దృష్టి మరియు సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక గుర్తింపు పొందారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రాజెక్ట్ ప్రదర్శనకు "స్మార్ట్ అండ్ సస్టైనబుల్ క్రాప్ మేనేజ్‌మెంట్" అనే





అంశాన్ని తీసుకున్నారు. విద్యార్థులు వ్యవసాయ రంగంలో స్మార్ట్ పద్ధతులు, యాంత్రిక పరిష్కారాలు మరియు వనరుల సమర్థ వినియోగంపై వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు. విజేతలు తమ సృజనాత్మకత, ఖచ్చితత్వం మరియు ప్రాయోగిక దృక్పథంతో ప్రత్యేకంగా నిలిచారు. ఈ విజయానికి మార్గదర్శకులుగా నిలిచిన సివిల్ ఇంజినీరింగ్ విభాగపు లెక్చరర్ జె. హరికృష్ణ మరియు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగపు సీనియర్ లెక్చరర్ కె.టి. రఘురాం ను ప్రత్యేకంగా అభినం దించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ,అధ్యాపకులు విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, ఇలాంటి వేదికలు వారి సాంకేతిక నైపుణ్యా లను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

# వ్యాస రచన కార్యక్రమం విజవంతం చేసిన మీ అందరికి ప్రత్యేక శుభాకాంక్షలు

**- ఎం జె పి వి సి వ్యవస్థపాక అధ్యక్షులు కెవి నరసింహా**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.ఎం జె పి వి సి ఆధ్వర్యంలో మక్తల్ అసెంబ్లీ పరిధిలో 1/4/2026 బుధవారం ఈ రోజు ఉదయం 9 గంటల నుండి 10:30 వరకు గంటలకు వ్యాస రచన రాయడం జరుగుతుంది ఈ వ్యాస రచన మక్తల్ నియోజకవర్గం పరిధిలో పెద్ద ఎత్తున పాల్గొని విజవంతం చేసిన చేయించిన అశోక్ శంకర్ నరసింహా వెంకట్ రవి శ్రేయోభిలాషులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు కెవి నరసింహా ఎం జె పి వి సి వ్యవస్థపాక అధ్యక్షులు

1.మహాత్మా జ్యతిబా పూలె జీవిత చరిత్ర
2.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర
3.చదువుల తల్లి సావిత్రి బాయి పూలె జీవిత చరిత్ర
4.ఛత్రపతి శివాజి మహారాజ్ జీవిత చరిత్ర లపై వ్యాస రచన రాసారు అని అయినా అన్నారు

మక్తల్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన వ్యాస రచన పోటీలో
కృష్ణ మండలం సెంటర్
గుండెబాల్లుర్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ సెంటర్ లో
పురుషులు 7 స్త్రీలు 17
మగానుర్ మండలం సెంటర్స్
కొల్పూర్ మండల ప్రాథమిక పాఠశాల
పురుషులు 2 స్త్రీలు 12
వాడ్వాట్ జిల్లా పరిషత్ హై స్కూల్
పురుషులు 1 స్త్రీలు 23
మక్తల్ మండలం సెంటర్
గీతం హై స్కూల్
పురుషులు 10 స్త్రీలు 23
ఉట్కూరు మండలం సెంటర్
చిన్న పోర్ల జిల్లా పరిషత్ హై స్కూల్
పురుషులు 2 స్త్రీలు 19
లలో వ్యాస రచన పోటీ రాయడం జరిగింది అని
మొత్తం పురుషులు 22 మంది. స్త్రీలు 94 మొత్తం 116 మంది వ్యాస రచన రాయడం జరిగింది అలాగే బహుమతులా తేదీలను త్వరలో ప్రకటిస్తాం అని కెవి నరసింహా ఒక ప్రకటనలో తెలిపారు



# గండి క్షేత్రం వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న రాజంపేట టీడీపీ యువనేత పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు


**ఉమ్మడి కడప జిల్లా** చక్రాయపేట మండలం వేంపల్లి సమీపం గండి క్షేత్రం వీరాంజనేయ స్వామి వారిని బుధవారం రోజు రాజంపేట టీడీపీ యువనేత శ్రీ పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు గండి క్షేత్రం ఆంజనేయు స్వామి వారిని దర్శించారు తదుపరి ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు ఐ గండి క్షేత్రం విశిష్టతలు తెలుసుకున్నారు కడప జిల్లాలోని గండి వీరాంజనేయస్వామి ఆలయ చరిత్ర త్రేతాయుగంలో శ్రీరాముని కాలం నాటిది. రాముడు లంక నుంచి అయోధ్యకు తిరిగి వస్తుండగా, వాయుదేవుడు బంగారు పుష్పాలతో అలంకరించిన ఈ ప్రదేశంలో విశ్రాంతి తీసుకున్నాడు. అక్కడ రాముడు తన బాణంతో ఆంజనేయస్వామి రూపాన్ని కొండపై చిత్రీకరించాడు. ఆ చిత్రానికి వ్యాసరాజ తీర్థులు విగ్రహ రూపాన్ని అందించారు. గండి క్షేత్ర



విశేషాలు:నిజరూప హనుమంతుడు: రాముడు ఆంజనేయుడి ఎడమచేతి చిటికెన వేలు చిత్రీకరించడం మర్చిపోయాడు. వ్యాసరాజ తీర్థులు ఆ విగ్రహాన్ని చెక్కుతున్నప్పుడు, ఆ వేలును పూర్తి చేయడానికి ప్రయత్నించగా, వేలు తెగిపోయి రక్తం రావడం వల్ల, రాముడు గీసినట్లే ఉండాలని ఆ వేలును అలాగే వదిలేశారని చెబుతారు.క్షేత్రం పేరు: పాపాగ్ని నది, కొండల మధ్య "గండి" (దారి) ఉండటం వల్ల ఈ ప్రదేశానికి "గండి క్షేత్రం" అని పేరు వచ్చింది.
ప్రత్యేకత: ఇక్కడ ఆంజనేయుడు సజీవంగా ఉంటాడని, తాజా పూల అలంకరణతో భక్తులకు అద్భుతమైన అనుభూతిని ఇస్తాడని ప్రతీతి.ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత.

**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం. మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ సీఎంఆర్ ఆఫ్ చెక్కులు వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ మండల అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గణేష్ అన్నగారు, చిట్యాల సర్పంచ్ రహమాత్ పాషా, ముస్లపల్లి సర్పంచ్ పవిత్ర నాగరాజ్, సీనియర్ నాయకులు ఓబులేష్, గాసం నరసింహ, అశోక్ మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు






# పేరుపల్లిలో పూలే--అంబేద్కర్ జయంతి వేడుకలకు -- పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా

**వ్యవస్థాపక అధ్యక్షులు దామాల సర్వయ్య**
**ఖమ్మం జిల్లా బ్యూరో మార్చి 1**
పేరుపల్లి గ్రామంలో పూలే--అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమ్ మిషన్ ఐడియాలజీ ఫౌండర్ ప్రెసిడెంట్ దామాల సర్వయ్య హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 14న పూలే--అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఛైర్మన్ దామాల సత్యం మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాల సాధనలో యువత ముందుండాలని కోరారు. జయంతి రోజున నిర్వహించే ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దామాల వెంకన్న, అజ్మీరా రాందాస్, పప్పుల శ్రీను, బానోత్ నెహ్రూ, వరద సాయకుమార్, నరేందర్,దాసూరు తుమ్మల రమణ, ధార విజయలక్ష్మి తదితర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖో ఖో పోటీలకు ఎంపికైన..మక్తల్. కు చెందిన డిగ్రీ విద్యార్థిని అనిత.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.పాలమూరు యూనివర్సిటీలో మార్చి 16, 17 తేదీలలో జరిగిన యూనివర్సిటీ స్థాయి మహిళల ఖో ఖో పోటీలలో మక్తల్ కు చెందిన డిగ్రీ విద్యార్థిని అనిత, హైదరాబాదులో బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ చేస్తున్న విద్యార్థిని సుష్మ ( గురల్లపల్లి) అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్స్ జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు ఎన్ ఐ ఎస్ ఖో ఖో కోచ్, ఫిజికల్ డైరెక్టర్ బి.రూప తెలిపారు. సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్స్ ఖో -ఖో పోటీలకు ఎంపికైన క్రీడాకారినులు అనిత, సుష్మ ఈ నెల 2 నుండి 4 వరకు కర్ణాటక రాష్ట్రం ధావన్ గిరి యూనివర్సిటీ లో జరుగు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖో -ఖో ఉమెన్స్ టోర్నమెంట్లో పాల్గొంటారని కోచ్ బి.రూప తెలిపారు. సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ జాతీయ స్థాయి ఖో ఖో ఉమెన్స్ పోటీలకు ఎంపికైన అనిత, సుష్మ క్రీడాకారిణులను ,అందుకు కృషిచేసిన కోచ్ బి.రూపను తెలంగాణ కోకో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవరెడ్డి ,నేతి కృష్ణమూర్తి, అడ్వైజర్ బి.గోపాలం, పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, విలియం, బాలరాజయ్య అభినందించారు.

## మక్తల్ కేంద్రంలో ఓపెన్ టెన్త్ మరియు ఓపెన్ ఇంటర్ పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేయాలి.

**- జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు కి డీటీఎఫ్ వినతి**



**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గ.రాష్ట్ర మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి దృష్టికి సైతం ఈ విషయాన్ని తీసుకువెళ్లిన డీటీఎఫ్ వెనకబడ్డ ప్రాంతమైన మక్తల్, మాగనూరు, కృష్ణ,తదితర చుట్టుపక్కల గ్రామాల్లో పాఠశాల స్థాయిలో,ఆ తరువాత డ్రాపౌట్ల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది.వీరికి చదువుకునే ఒక మంచి సదుపాయంగా ఓపెన్ స్కూల్ విద్య అందుబాటులోకి వచ్చింది. వీరు తమ పై చదువుల కోసం అనివార్యంగా ఓపెన్ స్కూల్ ను ఎంచుకుంటారు. వీరిలో అత్యధికంగా మహిళలు,వికలాంగులు, గర్భిణీ స్త్రీలు ఉండటం జరుగుతుంది.కానీ వీరు విద్యా సంవత్సరాంతం జరిగే పరీక్షలు రాయడానికి చాలా మారుమూల ప్రాంతాల నుంచి, నారాయణపేట జిల్లా కేంద్రానికి రావాల్సి ఉంటుంది.ముఖ్యంగా మక్తల్ మరియు పరిసర ప్రాంతాల నుంచి ప్రతి ఏడాది 400 విద్యార్థులు ఓపెన్ 10. టీ ఆహ్ మరియు ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాస్తారు.వీళ్లంతా చాలా గ్రామీణ ప్రాంతాల నుంచి 60,70 కిలోమీటర్లు ప్రయాణం చేసి జిల్లా కేంద్రమైన నారాయణ పేటకు వచ్చి పరీక్షలు రాస్తారు.వీరికి ఎలాంటి రవాణా సాధనాలు ఉండవు. కొన్నిసార్లు సమయానికి పరీక్ష సెంటర్లకు కూడా చేరుకోలేరు.ఇవన్నీ కూడా కొందరిని ఈ చదువుకు సైతం దూరం చేసే అవకాశం ఉంది.కావున మక్తల్ పరిసర ప్రాంతాల్లో అత్యధికంగా విద్యార్థులు ఈ పరీక్షలను రాస్తున్నందున ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన సెంటర్లను మక్తల్ లోనే ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి డి టీ ఎఫ్ తరఫున వినతి పత్రాన్ని సమర్పించాము.డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, జిల్లా అధ్యక్షురాలు హైమావతి, మక్తల్ మండల అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు.

## తిరువూరు పట్టణంలో చౌక ధరల దుఖానాలను తనిఖీ చేసిన రెవెన్యూ డివిజనల్ అధికారి - ఏ.కుమార్



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.2**
తిరువూరు పట్టణంలో చౌక ధరల దుకాణాలను తనిఖీలు చేసిన తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్ ఆఫీసర్ కుమార్ తిరువూరు పట్టణం లో 4,38 - లతోపాటు పలు చౌక ధరల దుకాణాలను తనిఖీ చేశారు.సందర్భంగా,అన్ని కార్డు దారులకు తాగునీరు తప్పనిసరిగా అందించాలని,50 నుండి 65.సంవత్సరాల వయస్సు గల వారికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అలాగే,షాప్ టైమింగ్‌ను ఉదయం 8 గంటల నుండి 12.గంటల వరకు కాకుండా ఉదయం 7.గంటల నుండి 11.గంటల వరకు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీ.టి.శ్వేత,డీలర్స్ లు పాల్గొన్నారు.

## విజయవాడ టు జగదల్పూర్ నేషనల్ హైవే - 30.వ నెంబర్

**- రహదారి- పై తిరువూరు పంపింగ్ స్కీం వద్ద ప్రమాదం**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.2**



విజయవాడ టు జగదల్పూర్ నేషనల్ హైవే 30.వ నెంబర్ రహదారిపై తిరువూరు పంపింగ్ స్కీం వద్ద ప్రమాదంపంపింగ్ స్కీం వద్ద ఆగివున్న ఆటోను వెనుక నుండి ఢీ-కొన్న బొలెరో వాహనం.ఆటోలో కూర్చున్న వెంపాటి సత్యవతి (60) సంఘటన స్థలంలోనే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.విసన్నపేట మండలం కలగర గ్రామానికి చెందిన ముగ్గురు ఒకే కుటుంబానికి చెందినవారిగా గుర్తింపు.భార్య సత్యవతి మృతి చెందగా భర్త ఆదాం,కొడుకు బాబురావు లకు తీవ్ర రక్తస్రావం కావడంతో అంబులెన్స్ ద్వారా తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి న పోలీసు అధికారులు.జరిగిన ప్రమాదంపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.

# విద్యుత్ పనుల్లో పాల్గొనే విద్యుత్ శాఖ ఉద్యోగులకు భద్రతా పరికరాలు తప్పనిసరి.

**టీజీఎన్పిడిసిఎల్ నిజామాబాద్ సర్కిల్ ఎస్ ఈ పివి రాజేశ్వరరావు.**

**మన మహతి న్యూస్ నిజామాబాద్ మండల ప్రతినిధి ఏప్రిల్ 2:-**
క్షేత్రస్థాయిలో విద్యుత్ పనులు నిర్వహించే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా భద్రత పరికరాలు ధరించి తమ విధులు నిర్వర్తించాలని నిజామాబాద్ సర్కిల్ విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ పివి రాజేశ్వరరావు విద్యుత్ ఉద్యోగులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మరియు నిజామాబాద్ జిల్లా విద్యుత్ శాఖ పరిధిలో క్షేత్రస్థాయిలో రోజువారి విధులను నిర్వర్తిస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందని విద్యుత్ శాఖ నిజామాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ కార్యాలయము మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో విద్యుత్ శాఖ సర్కిల్ ఎస్ ఇ తెలిపారు.ప్రధానంగా క్షేత్రస్థాయిలో విద్యుత్ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో హెల్మెట్ హ్యాండ్ గ్లౌజ్ మరియు. ఎర్త్ రాడు వంటి భద్రత పరికరాలు లేకుండా ఉద్యోగులు ఎట్టి పరిస్థితులలో తమ విధులు నిర్వహించవద్దని ఈ ప్రకటనలో తెలిపారు, ఈ విషయమై ఇప్పటికే సంబంధిత శాఖ ఉద్యోగులకు పలుమార్లు స్పష్టమైన భద్రతా మార్గదర్శకాలు జారీచేసినప్పటికీ కొన్ని చోట్ల విద్యుత్ ఉద్యోగులు భద్రతా పరికరాలు ఉపయోగించకుండా పనిచేయడం వల్ల వివిధ రకాల ప్రమాదాలు చోటుచేసుకొని విద్యుత్ ఉద్యోగులు తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు అత్యంత బాధాకరమని ఈ యొక్క ప్రకటనలో నిజామాబాద్ సర్కిల్ విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తెలిపారు, ఇకపై సంబంధిత విద్యుత్ ఉద్యోగులు భద్రతా నిబంధనలు పాటించని వారిపై శాఖ పరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ




నిజామాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజేశ్వరరావు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో విద్యుత్ ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశారు.
ఇంకా ఈ సందర్భంగా విద్యుత్ శాఖ. ఎస్ ఈ, తమ ప్రకటనలో విద్యుత్ శాఖ ఉద్యోగుల ప్రాణం అమూల్యమైనదని మరియు ఉద్యోగుల భద్రత మా అగ్ర ప్రాధాన్యత అని, అదేవిధంగా పలుమార్లు విద్యుత్ ప్రమాదాలపై విద్యుత్ శాఖ సిబ్బందికి అనేక అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని, ప్రమాదాలు జరగకుండా సిబ్బందికి భద్రతా సూత్రాలు పాటించాలని ఆదేశించడం జరిగిందని, అలాగే విద్యుత్ ఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకొని నిజామాబాద్ జిల్లా విద్యుత్ శాఖ తరపున సంబంధిత శాఖ ఉద్యోగులకు పలు కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగానే ఎల్ సి యాప్ ను కూడా ప్రవేశపెట్టినట్లు విద్యుత్ శాఖ నిజామాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ పీవీ రాజేశ్వరరావు తమ ప్రకటనలో వివరించారు, అంతేకాకుండా ఈ యొక్క ఎల్సీ యాప్ ద్వారా లైన్ క్లియరెన్స్ ప్రక్రియను సులభతరం చేసి విద్యుత్ ప్రమాదాలను మానవ తప్పిదాలను నివారించవచ్చని, తద్వారా ఎల్ సి యాప్ లో సంబంధిత ఫీడర్ పై ఏ ఈ కి రిక్వెస్ట్ ఇవ్వడం, ఆ ఆధారంగా సబ్ స్టేషన్ ఆపరేటర్కు సమాచారం చేరడం జరుగుతుందని, ఈ సందర్భంగా సంబంధిత లైన్ మెన్, భద్రతా విషయంలో అవసరమైన జాగ్రత్తలు మరియు పని వివరాలు నమోదు చేయవలసి ఉంటుందని మరియు లైన్ క్లియరెన్స్ పని పూర్తి అయ్యాక తిరిగి అదే యాప్ లో రిటర్న్ ఇవ్వవలసి ఉంటుందని ఈ యొక్క విధానము పూర్తిగా సురక్షితమైనదిగా ఉంటుందని మరియు విద్యుత్ ప్రమాదాల నివారణకు అత్యంత ఉపయోగకరమైనదిగా కూడా ఉంటుందని విద్యుత్ ఎస్ ఈ పివిరాజేశ్వరరావు తమ ప్రకటనలో పేర్కొన్నారు, మరియు ముఖ్యంగా జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా నిజామాబాద్ జిల్లా సర్కిల్లోని డి ఈ (టెక్నికల్) అధికారులను సంబంధిత పనులకు సేఫ్టీ అధికారులుగా నియమించామని, అంతేకాకుండా ప్రతిరోజు ఉదయం అన్ని విద్యుత్ సెక్షన్ కార్యాలయాల్లో పెప్ టాక్ నిర్వహిస్తూ విద్యుత్ ఉద్యోగులకు భద్రతపై తగిన అవగాహన కల్పిస్తున్నామని నిజామాబాద్ విద్యుత్ శాఖ సర్కిల్, ఎస్ ఈ తమ ప్రకటనలో తెలిపారు. చివరగా ప్రతి ఉద్యోగి జీవితం ఎంతో విలువైనదని ఇందుకు సంబంధించి ప్రతి విద్యుత్ శాఖ ఉద్యోగి భద్రతనే మా అగ్ర ప్రాధాన్యత అని విద్యుత్ శాఖ నిజామాబాద్ సర్కిల్ ఎస్ ఈ పివి రాజేశ్వరరావు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మరోసారి స్పష్టం చేశారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- సమీకృత భూభారతి పోర్టల్‌తో తొలి అడుగు**
**- రేపటి నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు**
**- స్మార్ట్ ఫోన్‌తో ఇంటినుంచే భూ సేవల లభ్యత**

రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచన మేరకు రెవెన్యూ శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు అన్నారు. ఇందులో భాగంగా రైతులకు పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను తయారు చేశామన్నారు. ఈ పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించి భూ వివాదాల పరిష్కారానికి తొలి అడుగు వేయబోతున్నామని వెల్లడించారు. ఇక్కడ వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేర్పులు చేసి భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేరళం పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాసరెడ్డి గారు బుధవారం నాడు ఈ పోర్టల్ ప్రారంభానికి సంబంధించి రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రైతు కోణంలో రూపొందించామని సామాన్య ప్రజానీకానికి ముఖ్యంగా రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 2నుంచి ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కొస్గి మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లు పోర్టల్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని




సూచించారు.గతంలో మాదిరిగా రైతులు తమ భూ సేవల కోసం మీ సేవ కేంద్రాలకు వెళ్లవలసిన పనిలేకుండా తన ఇంటి నుంచే భూ సేవలు పొందేవిధంగా పోర్టల్‌ను రూపొందించామని అన్నారు. రైతులు తమ భూమి హద్దులు తేల్చాలని సర్వే అధికారుల చుట్టూ తిరిగేవారని, ఇప్పుడు ఎక్కడికీ వెళ్లకుండా ఇంటి నుంచే భూభారతి పోర్టల్ ద్వారా పొందవచ్చన్నారు. రైతు లాగిన్ అయిన వెంటనే తనకు ఉన్న భూమి వివరాలు కనిపిస్తాయి. ఎన్నిఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు ఎంతచెల్లించాలో కనిపిస్తుంది.
ఫీజు చెల్లించిన తర్వాత ఆ వివరాలు ఆ గ్రామంలో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ లాగిన్‌కు వెళుతుంది. ఆతర్వాత రెండు రోజుల్లో ఆ రైతు భూమికి ఆనుకొని ఉన్న రైతులకు నోటీసులు జారీ చేస్తారు. తర్వాత ఏడు రోజుల్లోపు సర్వే తేదీని సదరు లైసెన్స్‌డ్ సర్వేయర్ ఖరారు చేయడమేగాక సర్వేకూడా రోవర్లతో పూర్తి చేస్తారు. దీనిని సిస్టమ్‌లో నమోదు చేశాక అది మండల సర్వేయర్ స్క్రూటినీకి వెళుతుంది. ఆపై మండల తహశీల్దార్ ఆమోదం పొందాక దరఖాస్తుదారైన రైతుకు ఎల్‌పిఎమ్, భూధార్ నెంబర్‌ల కేటాయింపు జరుగుతుంది. ఈ వివరాలు భూభారతి పోర్టల్‌లో కూడా నిక్షిప్తమవుతాయి.
సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ ను జనరేట్ చేసి భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈ ప్రక్రియలో రిజిస్ట్రేషన్ దరఖాస్తు ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యేవరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఎస్ ఎమ్ ఎస్ అలర్ట్స్ పంపిస్తారు.భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్యవసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నామని ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే మ్యాప్ (ఎల్‌పిఎమ్) యూనిక్ నెంబరు, అదేవిధంగా ప్రతి సర్వే నెంబర్‌కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని వెల్లడించారు.ఈ ఐదు మండలాల్లో రైతులు దరఖాస్తు చేసుకున్నతర్వాత సర్వే నిర్వహించడానికి అవసరమైన సర్వేయర్లను అందుబాటులో ఉంచామని అలాగే గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు స్వస్తి చెప్పి రోవర్లతో సర్వే నిర్వహిస్తామని తెలిపారు. దీనివల్ల సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తవుతుందని, కచ్చితమైన సర్వే వివస్తాయని తెలిపారు.భూ సమస్యలు రైతు జీవితంలో పెద్ద అడ్డంకిగా మారాయని వాటికి శాశ్వత పరిష్కారం చూపించేందుకు ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ఒక కీలకమైన ముందడుగు అని రైతు ఇంటి నుంచే అన్నిసేవలు పొందేలా పారదర్శక వ్యవస్థను తీసుకువస్తున్నామని ఇది రెవెన్యూ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పునకు నాంది అవుతుందని మంత్రి పొంగులేటి అన్నారు.

# గీతంలో శ్రేష్ఠతకు ప్రోత్సాహకంప్రతిభావంతులై విద్యార్థులకు ఏస్ అవార్డులు-2026 ప్రదానం.








**సంగారెడ్డి, ఏప్రిల్ 01,మన మహతి న్యూస్ :**
శ్రేష్ఠతకు పట్టంకట్టి, ప్రతిభావంతులను ప్రోత్సహించే లక్ష్యంతో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం ఏస్ అవార్డులు-2026ను ప్రదానం చేసింది. ఉత్సాహభరితమైన, చైతన్యవంతమైన ప్రాంగణ జీవితాన్ని ప్రతిబింబిస్తూ, శ్రేష్ఠత, ఆవిష్కరణ, విద్యార్థుల సంపూర్ణ విజయాలను వేడుకగా జరుపుకుంది. విద్య, సాంస్కృతిక, క్రీడా రంగాలలో రాణించిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి, ఇతరులకు ప్రేరణగా నిలిచింది.ఆవిష్కరణ, సాంకేతికత, సృజనాత్మక శ్రేష్ఠత, సామాజిక ప్రభావం, నాయకత్వం వంటి విభాగాలలో అత్యుత్తమ విజయాలకు గుర్తింపుగా ఈ ఏస్ అవార్డులను ఇచ్చి ప్రోత్సహించారు. వీటితో పాటు ఉత్తమ అథ్లెట్ (యువతీ యువకులు), ఈ యేటి మేటి జట్టు (టీమ్ ఆఫ్ ది ఇయర్), వర్ధమాన క్రీడా ప్రతిభ, క్రీడా ప్రదర్శనలో శ్రేష్ఠత వంటి అవార్డుల ద్వారా క్రీడా రంగంలోని అత్యుత్తమ ప్రతిభావంతులను కూడా సత్కరించారు.అలాగే, విద్యార్థి క్లబ్బులు, ప్రత్యేక ఆసక్తి సమూహాలు (ఎస్ఐజీలు) - వారి సృజనాత్మకత, సహకారం, ప్రాంగణ భాగస్వామ్యానికి చేసిన కృషికి గుర్తింపును ఇవ్వడం ద్వారా బలమైన సామాజిక భావాన్ని పెంపొందించారు.విద్య, సహ-పాఠ్య రంగాలలో శ్రేష్ఠతను ప్రోత్సహించడం ద్వారా, అన్ని రంగాలలో రాణించే, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వ్యక్తులను తీర్చిదిద్దాలనే గీతం యొక్క నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రస్ఫుటీకరించింది. అవార్డు గ్రహీతల స్ఫూర్తిదాయకమైన కథలతో తోటివారిలో ప్రేరణ, ఆకాంక్షలను ఈ కార్యక్రమం పెంపొందించింది.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు; రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని, విజేతలకు అవార్డులను ప్రదానం చేసి, వారి వెన్నుతట్టి ప్రోత్సహించారు. స్టూడెంట్ లైఫ్ మేనేజర్ ఫిజా అహ్మద్; స్పోర్ట్స్ మేనేజర్ సూరజ్ వాడపల్లి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

# 17 మంది కి 6 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్,సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్.**



సంగారెడ్డి,ఏప్రిల్ 01,మన మహతి న్యూస్ :



సంగారెడ్డి పట్టణంలో జగ్గారెడ్డి గారి క్యాంప్ కార్యక్రమంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది . 17మంది లబ్ధి దారులకు సుమారు 6 లక్షల విలువైన చెక్కులు మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి



తోపాజీ అనంత కిషన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అశోక్ రెడ్డి పట్టణ అధ్యక్షులు జార్జ్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్,మహేష్, మహేష్ గౌడ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

**పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ, స్టేషన్ రికార్డులను పరిశీలించారు.**

**ఇన్వెస్టిగేషన్‌లో వేగం పెంచి బాధితులకు సత్వర న్యాయం అందించాలి.**

**నేరాలు, ఆన్‌లైన్ మోసాల నివారణకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి -- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**



సంగారెడ్డి, ఏప్రిల్ 01,మన మహతి న్యూస్ : ఏప్రిల్-01,

బుధవారం సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రతను పరిశీలించారు. వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను క్రమబద్ధంగా ఉంచాలని సూచించారు. స్టేషన్ రికార్డులు జనరల్ డైరీ, హిస్టరీ షీట్లు, పిటిషన్ రిజిస్టర్‌లను తనిఖీ చేస్తూ.. అన్ని రికార్డులు తాజా సమాచారం తో అప్డేట్‌గా ఉంచాలని అన్నారు. పెండింగ్ మరియు అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఉండాలని ఎస్.హెచ్. ఓ కు సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం "అరైవ్ అలైవ్" వంటి ప్రత్యేక



కార్యక్రమాలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, రోడ్డు నిర్మాణంలో లోపాలను, అధిక ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలనౌ గుర్తించి, ఎన్ హెచ్ ఎ ఐ తో చర్చించి, మరమత్తులు చేయించాలని అన్నారు. తరచూ వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, నాకాబంది వంటి ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, కేడీలు, అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. సైబర్



నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. వ్యక్తిగత సమస్యలేమైనా ఉన్నట్లయితే సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# గండి క్షేత్రం వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న రాజంపేట టీడీపీ యువనేత పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు.

**ఉమ్మడి కడప జిల్లా ఏప్రిల్ 01,మహతి న్యూస్ ప్రతినిధి:-**

చక్రాయపేట మండలం వేంపల్లి సమీపం గండి క్షేత్రం వీరాంజనేయ స్వామి వారిని బుధవారం రోజు రాజంపేట టీడీపీ యువనేత శ్రీ పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు గండి క్షేత్రం ఆంజనేయు స్వామి వారిని దర్శించారు తదుపరి ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు ఐ గండి క్షేత్రం విశిష్టతలు తెలుసుకున్నారు కడప జిల్లాలోని గండి వీరాంజనేయస్వామి ఆలయ చరిత్ర త్రేతాయుగంలో శ్రీరాముని కాలం నాటిది. రాముడు లంక నుంచి అయోధ్యకు తిరిగి వస్తుండగా, వాయుదేవుడు బంగారు పుష్పాలతో అలంకరించిన ఈ ప్రదేశంలో విశ్రాంతి తీసుకున్నాడు. అక్కడ రాముడు తన బాణంతో ఆంజనేయస్వామి రూపాన్ని కొండపై చిత్రీకరించాడు. ఆ చిత్రానికి వ్యాసరాజ తీర్థులు విగ్రహ రూపాన్ని అందించారు. గండి క్షేత్ర విశేషాలు:నిజరూప హనుమంతుడు: రాముడు



ఆంజనేయుడి ఎడమచేతి చిటికెన వేలు చిత్రీకరించడం మర్చిపోయాడు. వ్యాసరాజ తీర్థులు ఆ విగ్రహాన్ని చెక్కుతున్నప్పుడు, ఆ వేలును పూర్తి చేయడానికి ప్రయత్నించగా, వేలు తెగిపోయి రక్తం రావడం వల్ల, రాముడు గీసినట్లే ఉండాలని ఆ వేలును అలాగే వదిలేశారని చెబుతారు.

క్షేత్రం పేరు: పాపాగ్ని నది, కొండల మధ్య "గండి" (దారి) ఉండటం వల్ల ఈ ప్రదేశానికి "గండి క్షేత్రం" అని పేరు వచ్చింది.ప్రత్యేకత: ఇక్కడ ఆంజనేయుడు సజీవంగా ఉంటాడని, తాజా పూల అలంకరణతో భక్తులకు అద్భుతమైన అనుభూతిని ఇస్తాడని ప్రతీతి.ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు...

# ప్రమాదవశాత్తు గాయపడిన మహంకాళి కిరణ్ ను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ది. 01-04-2026 బుధవారం. ఖమ్మం జిల్లా** ఏదులాపురం మున్సిపాలిటీ 4 వ వార్డు కి చెందిన మహంకాళి కిరణ్ స్థానికంగా రాడ్ వైండింగ్ పని చేసుకుంటూ కుటుంబం తో కలిసి జలగం నగర్ లో నివాసం ఉంటున్నాడు. ఇటీవల రాడ్ వైండింగ్ పని చేస్తూ ప్రమాదవశాత్తు బిల్డింగ్ మీద నుండి పడి కాలు చెయ్యి విరిగి హాస్పిటల్ లో చికిత్స అనంతరం వారు ఇంటికి రాగ స్థానిక వార్డు కౌన్సిలర్ బోయిన కుమారి సంగయ్య గారి ధ్వారా విషయం తెలుసుకొని కిరణ్ గారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి , ప్రమాదానికి గల కారణం తెలుసుకొని విచారం వ్యక్తం చేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. రోజు వారి కూలి కావటం వల్ల వారికి నిత్యవసర సరుకులు, బియ్యం మరియు వైద్య ఖర్చుల నిమిత్తం తన సొంత నిధుల నుండి 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బోయిన సంగయ్య, కొట్టం రంజిత్ రెడ్డి,మునగాల నాగయ్య, అబ్దుల్, క్రిష్ణ, శ్రీనివాస్, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులకు ఆహ్వానం: ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్


**మన మహతి న్యూస్ కొత్తగూడెం**



తెలంగాణలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలిసెట్–2026)కు దరఖాస్తుల ప్రక్రియ మొదలైందని రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్ తెలిపారు.పదోతరగతి పాసైన మరియు చదువుతున్న విద్యార్థులు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు మే 13న పాలిసెట్ నిర్వహించనున్నారు. ఇందుకోసం ఫిబ్రవరి 2 నుంచి ఏప్రిల్ 20వరకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారుదరఖాస్తు రుసుం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.250; ఇతరులకు రూ.500రూ.100 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 21వరకు; రూ.300 తత్కాల్ రుసుంతో ఏప్రిల్ 22వరకు దరఖాస్తుకు గడువు ఇచ్చారు. పరీక్ష ముగిసిన 12 రోజుల తర్వాత ప్రభుత్వం ఫలితాలను విడుదల చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ఏప్రిల్ ఫూల్ వద్దు -- కూల్‌గా మొక్క నాటితే ముద్దు: ప్రకృతి ప్రేమికుడు కె. ఎన్. రాజశేఖర్

మన మహతి న్యూస్, కొత్తగూడెం:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రకృతి పరిరక్షణకు అంకితభావంతో కృషి చేస్తున్న ప్రకృతి ప్రేమికుడు కె. ఎన్. రాజశేఖర్ తన హరిత ఉద్యమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నారు. ప్రతి రోజూ ఒక మొక్క నాటే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఆయన, 2101వ రోజు సందర్భంగా లక్ష్మణ ఫలం ఔషధ మొక్కను నాటారు.ఏప్రిల్ 1న "ఏప్రిల్ ఫూల్ వద్దు -- కూల్‌గా మొక్క నాటితే ముద్దు" అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రధాని "మన్ కీ బాత్" కార్యక్రమం నుంచి ప్రేరణ పొందిన రాజశేఖర్, పర్యావరణ పరిరక్షణపై సమాజంలో అవగాహన కల్పించడంలో విశేషంగా కృషి చేస్తున్నారు.సింగరేణియన్‌గా విధులు నిర్వహిస్తూ, ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

# లేబర్ కోడులను రద్దు చేయాలి

**తిరువూరు సిఐటియు నాయకుల డిమాండ్స్**




మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.2

లేబర్ కోడలను రద్దు చేయాలి అని తిరువూరు సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు కార్మికులు పోరాడి సాధించు కున్న 29.కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలు గు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వ ర్యంలో కార్మికులు తిరువూరు బోసు బొమ్మ బస్ స్టాప్ సెంట ర్లో ఆందోళన చేశారు.

నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కోరుతూ 36.కోట్ల మంది కార్మికులు ఫిబ్రవరి 12.న దేశవుత సమ్మె చేసినప్ప టికీ కేంద్ర ప్రభుత్వం పట్టించు కోకుండా ఏప్రిల్ ఒకటో తేదీ నుండి అమలు చేయాలని నిర్ణయించడం దుర్మార్గమని సిఐటియు జిల్లా నాయకులు బి.వెంకటేశ్వరరావు అన్నారు. అంతేకాకుండా స్వాతంత్ర పూర్వం ఉంది అమెరికా చిక్కోనగరంలో ఎయిర్ మార్కెట్ పెద్ద ఎత్తున పోరాడి 8.గంటల పని విధానాన్ని సాధించుకుంటే ఈ ప్రభుత్వాలు పనిగంటలు పెంచడంతోపాటు మహిళ కూడా రాత్రిపూట షిఫ్ట్ లో పనిచేయాలని లేబర్ కోర్సులో భాగంగా అమలు చేయడం కార్పొరేట్లకు ఏ విధంగా బడగలుతున్నాయో అర్థం అవుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఐలు నాయకులు ఎం నాగేంద్ర ప్రసాద్,సిఐటియు నాయకులు నాగరాజు, రమణ,బోదెమ్మ,విజయమ్మ ప్రకాష్ రావు,కొత్తపల్లి నాగేశ్వరావు,కూరపాటి వెంకటరత్నం,మరకాల ప్రకాష్ రావు,ఎస్ వెంకటేశ్వర్లు,సిహెచ్ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులు పకడ్బందీగా నిర్వహించాలి

**- ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు - ఏపీఓ అనురాధ**

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,ఏప్రిల్.2



ఉపాధి హామీ పనులు పకడ్బందీగా నిర్వహించాలి ఎంపీడీవో బుజ్జి గాని శ్రీనివాసరావు ఏపీఓ అనురాధ ఆదేశాలు ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలం లోని 21. గ్రామపం చాయతీలు,18 అనుబంధ తండాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పకడ్బందీగా నిర్వహించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బొజ్జగాని శ్రీనివాసరావు సూచించారుబుధవారం ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు,ఏపీఓ అనురాధలతో కలిసి కృష్ణారావుపాలెం గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ప్రతి గ్రామంలో రోజుకు సుమారు 8.వేల మంది శ్రామికులకు పని దినాలు కల్పించడమే లక్ష్యంగా పనులు నిర్వహించాలని తెలిపారుపని ప్రదేశాల్లో టెంట్లు,ప్రథమ చికిత్స కిట్లు,తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు జరుగుతున్న ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారపనుల నిర్వహణలో అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో జరిగే పనులను అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షిస్తారని తెలిపారు

# సాహితీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ.



సంగారెడ్డి, ఏప్రిల్ 01,మన మహతి న్యూస్ :స్వామియే శరణం అయ్యప్ప స్వామి జన్మదినం పురస్కరించుకొని బుధవారం స్థానిక జిల్లా కేంద్ర ఆసుపత్రి ఆవరణలో సాహితీ హాస్పిటల్ ఎండి రాము సాహితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది రోగులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. రాము మాట్లాడుతూ అన్న ప్రసాదం ప్రతి బుధవారం హాస్పిటల్లో రోగులకు




ఏర్పాటు చేస్తున్నామని అన్న ప్రసాద వితరణ ప్రారంభించి 100 వారాలు పూర్తయిందని అయ్యప్ప స్వామి దయతో భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మన మహతి న్యూస్

గురువారం,
ఏప్రిల్ 02, 2026

manamahatinews.com

## ఏజెన్సీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను మర్యాదా పూర్వకంగా కలిసిన రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య

**మన మహతి న్యూస్ భద్రాచలం**




ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య.ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ ను రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అలాగే గిరిజన తండాలు, కోయగూడాల్లో మినీ సబ్‌సెంటర్ల మంజూరు చేయడం, ఏజెన్సీ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, మరమ్మతులకు అవసరమైన నిధులు మంజూరు కి కృషి చేయాలని ఆయన సూచించారు.

## 20 రోజుల్లో భద్రగిరి మార్ట్ ఆధునీకరణ పనులు పూర్తి.... కాంట్రాక్టర్ ప్రవీణ్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించిన గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్.

**మన మహతి న్యూస్ భద్రాచలం**




ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్ గారి ఆదేశాలతో, గిరిజన శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ మధుకర్ ఆధ్వర్యంలో భద్రగిరి మార్ట్ ఆధునీకరణ పనులు కేవలం 20 రోజుల్లో పూర్తి చేసిన కాంట్రాక్టర్ ప్రవీణ్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేసినందుకు ఆయనను సత్కరించారు.అలాగే ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ పనులు సమయానికి పూర్తి కావడానికి కృషి చేసిన ఉప ఇంజనీర్ హరీష్ మరియు సహాయ ఇంజనీర్ శ్రీనివాస్‌లను అభినందించిన కార్యనిర్వాహక ఇంజనీర్ మధుకర్.

## ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం గా పదవి విరమణ చేసిన బి. కిషన్‌కు ఘన సన్మానం

**మన మహతి న్యూస్ ఇల్లందు** గిరిజన సంక్షేమ శాఖలో 33 సంవత్సరాల పాటు నిబద్ధతతో సేవలందించిన ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు బి. కిషన్ పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు.ముఖ్య అతిథిగా హాజరైన ఏసీఎంఓ రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యాబోధనతో పాటు మంచి లక్ష్యాల వైపు దారి చూపించే ఉపాధ్యాయులు సమాజంలో చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు.



గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం బి. కిషన్ చేసిన సేవలను కొనియాడారు.
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, విద్యార్థుల అభివృద్ధి, పాఠశాల పురోగతికి ఆయన చేసిన సేవలు విశేషమైనవని ప్రశంసించారు. అనంతరం సహచరులు, విద్యార్థులు బి. కిషన్‌కు ఘనంగా వీడ్కోలు పలికి, భవిష్యత్ జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో హెచ్.ఎం. నామ నాయక్, నాగరాజు, శారద, భావ్‌సింగ్, సాంబశివ రావు, చందు, టీ. వెంకటేశ్వర్లు, సుమతి, సోమరాజు, బాలాజ, సీఆర్‌టీలు మంగీలాల్, శివ, సురేష్‌బాబు, హన్మా తదితరులు పాల్గొన్నారు.

## శ్రమకు తగ్గ వేతనం 22,750 రూపాయలు ఇవ్వాలి: కమిషనర్‌కు కార్మికుల వినతి

**- నూతన కార్పొరేటర్లు కార్మికులకు అండగా నిలవాలి: భూక్యా రమేష్**

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**



కొత్తగూడెం మున్సిపల్ కార్మికులు కార్పొరేషన్ అయిన తర్వాత కూడా పాత 14,500 రూపాయల వేతనాలతోనే జీవనం కొనసాగిస్తున్నారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా రమేష్ తెలిపారు. ప్రతి కార్మికుడికి నెలకు 22,750 రూపాయలు వేతనం చెల్లించాలని, ఆరోగ్య--రక్షణ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.మాస్కులు, గ్లౌజులు, యూనిఫారాలు వంటి సౌకర్యాలు అందించడం లేదని, కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ సమావేశంలో జీతాల పెంపుపై తీర్మానం చేయాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబాల దుర్గమ్మతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమం,పాఠశాల అభివృద్ధికి మెరుగు శ్రీనివాస్ విశేష సేవలు




**మన మహతి న్యూస్, టేకులపల్లి**

టేకులపల్లి కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయుడు మెరుగు శ్రీనివాస్ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన 35 ఏళ్ల పాటు విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడారు. విద్యార్థుల అభివృద్ధి, పాఠశాల పురోగతికి చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని శ్రీనివాస్ దంపతులను సన్మానించారు.

## తిరువూరు తంగిళ్ళ బీడు లో ప్రజా ప్రభుత్వ స్థలములో అక్రమ గుడి పునర్ నిర్మాణం పై త్వరలోనే పై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తా

**ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజికవేత్త - మెహర్ బాబా!**
**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.2**

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజవర్గంలో తిరువూరు నగర పంచాయతీ తంగెళ్ల బీడు ఏరియాలో ఆ ఏరియా అన్ని వర్గాల ప్రజల కోసం ప్రజా ప్రభుత్వాలు కేటాయించిన భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న గుడి నిర్మాణం పై త్వరలోనే పై ఉన్నత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళతానని ప్రతిపక్ష ప్రజాపక్ష సామాజికవేత్త మెహర్ బాబా తెలిపారు.

2016వ సంవత్సరంలో అక్రమంగా కడుతున్న ఈ గుడి నిర్మాణాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిలిపివేసామని మరల ఈ మధ్యకాలంలో అధికారుల ప్రభయము లేకుండానే ఈ గుడి అక్రమ నిర్మాణం చేసింది కాక మరల ఈ మధ్యకాలంలో పునర్ నిర్మాణం అంటూ ప్రజలను మభ్యపెడుతున్న కొందరు పై



ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని మెహర్ బాబా తెలిపారు. ఇప్పటికే విషయంపై తిరువూరు మండల మేస్టేట్ వారికి ఫిర్యాదు చేసినట్లు అదేవిధంగా

ఈ విషయాన్ని నగర పంచాయతీ అధికారులకు కూడా తెలిపినట్లుగా సందర్భంగా తెలిపారు
ఈ అధికారులు ఈ అక్రమ నిర్మాణంపై ఏమి చర్యలు తీసుకుంటారో తెలియల్సి ఉందని అదేవిధంగా ప్రభుత్వ అధికారులు ఈ విషయంపై సరైన నిర్ణయాన్ని తెలపాలని.ఈ కూటమి ప్రభుత్వంలో నాయకులు ప్రభుత్వ స్థలాలను ఎక్కడపడితే అక్కడ కచ్చిబువేసి ఆపుకున్నట్లుగా ఈ ప్రజా ప్రభుత్వ భూమిని కూడా కర్చీఫ్ వేసి ఆపుకున్నట్లుగా చేస్తున్నారని
ఈ స్థలం హిందువులకి,క్రైస్తవులకి ముస్లింలకి,ఏ కులానికి,ఏ మతానికి,సంబంధం లేదని అక్కడ ఉన్న అన్ని వర్గాల,అన్ని కులాల,అన్ని మతాల,వారికి సంబంధించినటువంటి ఉపయోగ కరముగా ఉండే నిర్మాణం నిర్మించ వలసిన అవసరం ఎంతైనా ఉందని సామాజికవేత్త మెహర్ బాబా తెలిపారు.

## ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటాలు కొనసాగిస్తాం: సీపీఐ నేత జువారి రమేష్

**జఫర్గఢ్, ఏప్రిల్ 01**

మండలంలో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను వెలికితీసి అర్హులైన పేదలకు పంచే వరకు పోరాటాలు కొనసాగిస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల కార్యదర్శి జువారి రమేష్ తెలిపారు.బుధవారం అలియాబాద్ రెవెన్యూ శివారులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించే వరకు పార్టీ ఉద్యమాలు ఆగవని స్పష్టం చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, గత ప్రభుత్వాల కాలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని ఆరోపించారు. సీపీఐ ఆధ్వర్యంలో గతంలో ఇలాంటి భూములను వెలికితీసి పేదలకు పంపిణీ చేసిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారుల సహకారంతో అక్రమ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇల్లు లేని కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి, స్థలాలు కేటాయించే వరకు నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.




పార్టీ చేపట్టే భూ పోరాటాల్లో కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్ పాషా, పార్టీ నాయకులు వడ్లకొండ సుధాకర్, మహిళా సమాఖ్య నాయకురాలు ఎం.డి. నురున్నిసా, వేల్పుల పెద్దరాములు, రాడపక సత్తయ్య, ఎం.డి. జాఫర్, మంద బుచ్చయ్య, కుక్కల శోభ, ఎం.డి. అలీఫా, కలకోట కనకయ్య, మందపురి రజిత, యాదగిరి, నిర్మల, సుధాకర్, ఐలయ్య, సంతోష్, అరుణ, రమ, విజయ, భూక్య ధర్మనాయక్, బుల్లె సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలి

**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**






**వేములవాడ, ఏప్రిల్ 01**

జర్నలిస్టులు తమ హక్కులను సాధించుకోవాలంటే ఐక్యంగా పోరాటాలు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.బుధవారం సిరిసిల్ల జిల్లా వేములవాడలోని మున్నూరుకాపు భవన్‌లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ వేములవాడ నియోజకవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని తెలిపారు.గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా జర్నలిస్టులను మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఇండ్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, పెన్షన్ వంటి డిమాండ్ల సాధన కోసం జర్నలిస్టులు మళ్లీ పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కుడితాడు బాపురావు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారానికి కట్టుబడి పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని పేర్కొన్నారు. జిల్లాలో ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పెరుక రవి అధ్యక్షత వహించగా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, వేములవాడ కన్వీనర్ బిక్షపతి, కొప్పుల ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.వేములవాడ కమిటీ ఎన్నికతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వేములవాడ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి కొప్పుల ప్రసాద్, బొప్ప బిక్షపతి పోటీ పడగా, రహస్య బ్యాలెట్ ఓటింగ్‌లో బొప్ప బిక్షపతి (ప్రజా జ్యోతి) విజయం సాధించారు.అధ్యక్షుడు: బొప్ప బిక్షపతికార్యదర్శి: గొల్లపల్లి వేణు (ఇంద్రప్రభ)ఉపాధ్యక్షులు : కవ్వాల సురేందర్కోశాధికారి: సాహెద్ పాషాజాయింట్ సెక్రటరీలు: ఏం. సంజీవ్, చింతల శ్రీనివాస్కార్యవర్గ సభ్యులు: నడిగట్ల మధు, చక్రహరి దేవేందర్ రాజ్, నడికట్ల బిక్షపతి, బోడ్ల భరత్ బాబు, కొమురవెల్లి మునిష్ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## జనగామ మార్కెట్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై కఠినంగా వ్యవహరించాలి

**- మార్కెట్ యార్డ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**
**- గతంలో పల్లి కాయ కొనుగోలులో జరిగిన అవినీతిపై**
**- మార్కెట్ ఫీజు 2లక్షల 10వేలు తక్షణమే రికవరీ చేయాలి**
**- భూక్యా చందు నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**జనగామ, ఏప్రిల్ 01**

జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం నాయకులు మార్కెట్ కార్యదర్శి అంజిత్ రావుకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ మాట్లాడుతూ, గతంలో పల్లి కాయ కొనుగోలులో జరిగిన అవినీతి వ్యవహారంపై విచారణ జరిగినప్పటికీ, మార్కెట్ ఫీజుగా ఎగ్గొట్టిన రూ.2 లక్షల 10 వేలును ఇప్పటికీ రికవరీ చేయలేదని విమర్శించారు. తక్షణమే ఆ మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ప్రతి సంవత్సరం పల్లి కాయ, చింతపండు తదితర ఉత్పత్తుల కొనుగోలులో 'జీరో దందాలు' జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ సీజన్‌లో 30 కిలోల




బ్యాగుకు రూ.25 చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెట్ యార్డ్‌లో అర్థిదారులు సిండికేట్‌గా మారకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పారదర్శకత పెంచాలని సూచించారు. రైతుల ఉత్పత్తులను ఇ-నామ్ (వ-చీూవీ) ద్వారా కొనుగోలు చేసే విధానాన్ని అమలు చేయాలని, ఖుషీ ధరల పేరుతో అక్రమాలకు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు. ఇటీవలి టార్పాలిన్ అమ్మకాల వ్యవహారంపై కూడా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే మార్కెట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంగ బీరయ్య పాల్గొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com